# సర్వాయి పాపన్న కు ఘన నివాళులర్పించిన విప్ బీర్ల ఐలయ్య

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 18:** సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని సర్వాయి పాపన్న విగ్రహానికి ఆదివారం తెలంగాణ రాష్ట్ర విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఐలయ్య మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించేందుకు ఎల్లవేళలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఏ ఎజాస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎమ్మెస్ విజయ్ కుమార్ మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్ నీలం వెంకటస్వామి కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి చింతల ఫణి సునీతా శ్రీనివాసరెడ్డి ఎగ్గిడి శ్రీశైలం పొరల్ల సతీష్ ముదిగొండ శ్రీకాంత్ వల్లపు ఉప్పలయ్య వట్టి పల్లి శ్రీను మల్లెల శ్రీకాంత్ అంగిడి ఆంజనేయులు కాసుల భాస్కర్ ఆలేటి అనిల్ కొన్నె మల్లేష్ పర్శ నరేష్ రాజేష్ తదితర నాయకులతో పాటు గౌడ సంఘం నాయకులు ఘనగాని శంకర్ ఘనగాని సత్తయ్య చంద్రమౌళి సీస రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ కోదండరాం కు శుభాకాంక్షలు తెలిపిన స్రవంతి

**టీజెఎస్ నాయకురాలు స్రవంతి**

**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి ఆగస్టు 18:** గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన ఆచార్య ప్రొఫెసర్ కోదండరాం ను టీజేఎస్ నాయకురాలు అరికిల్ల స్రవంతి హైదరాబాద్ లోని ఆయన నివాసం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ రథసారథి సకలజనుల ఆశాజ్యోతి ఆచార్య కోదండరాం ను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ గా ఎన్ను కున్నందుకు కాంగ్రెస్ పార్టీ అధి నాయకురాలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఏర్పాటు లో కీలక భూమిక పోషించిన కోదండరాం ను గత కెసిఆర్ ప్రభుత్వం కనీసం గుర్తింపు కూడా ఇవ్వలేదని ఏ లక్ష్యం కోసమైతే తెలంగాణ ఏర్పడ్డదో ఆ ఆశయాలను తుంగలో తొక్కి పాలన చేస్తున్న



కెసిఆర్ కు వ్యతిరేకంగా పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారుడని కూడా చూడకుండా అనేక ఇబ్బందులకు గురిచేసిందని తెలిపారు. కానీ తెలంగాణని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఏర్పడ్డ తరువాత మొదటిసారి అధికారంలోకి రాగానే ఉద్యమ నాయకునికి ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించి తెలంగాణ అభివృద్ధి కి బాటలు వేసింది. తెలంగాణలో గాడిన పడ్డ విద్యా వ్యవస్థ దారిలో పడాలంటే కోదండరాం సార్ కి మంత్రి వర్గంలో చోటు కల్పించి, విద్యాశాఖ మంత్రి గా అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి స్రవంతి విజ్ఞప్తి చేశారు.

## అడ్డ గూడూరు లో కొలకత్తా ఘటనకు నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన

**దోషులను తక్షణమే ఉరి తీయాలి**

**విద్యార్థి సంఘం నాయకులు అరవింద్ నరేష్ గోపి**



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగస్టు 18:** కొలకత్తా లో జూనియర్ డాక్టర్ ఆర్జీకర్ ఆసుపత్రి మౌమిత అత్యాచార సంఘటనపై అడ్డ గూడూరు మండల కేంద్రంలో ఆదివారం పలు విద్యార్థి సంఘం నాయకులు బాలెంల అరవింద్ గూడెపు నరేష్ డప్పు గోపి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు అరవింద్ గోపి నరేష్ లు మాట్లాడుతూ కొందరు దుండగులు మానభంగం చేసి హత్యాచారం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కోవొత్తులతో నినాదాలు చేసుకుంటు దైవంతో సమానం అయిన డాక్టర్ వృత్తిలో ఉన్న వారికే దేశంలో రక్షణ లేదంటే దేశం దేశ ప్రజలు ఎటూ వెళు తున్నారో ప్రజలకే తెలియాలని అన్నారు. తక్షణమే దుండగులను అరెస్టు చేసి దుండగులను బహిరంగంగా ఉరి తీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరమేష్ గూడెపు గజ్జెల్లి రవి తాళ్ళపల్లి క్రిష్ణ బాలెంల అయోధ్య గూడెపు పరమేష్ డప్పు బాబు ఏలిజాల ప్రవీణ్ పయ్యావుల మత్స్యగిరి తుప్పత్తి నరేష్ పరిగేలా మహేష్ డప్పు పూర్ణ చందర్ గూడెపు నవీన్ గూడెపు గోవర్ధన్ మెతుకు చింటు గుజ్జ రాజు బాలెంల దుర్గా ప్రసాద్ బాలెంల బన్ని బాలెంల సిద్దు బాలెంల శివాజీ మంద మనీందర్ మంద చిన్నా గజ్జెల్లి రాహుల్ ఎలిజాల అరుణ్ పెరుమాండ్ల బన్ని ఎలిజాల నిఖిల్ గూడెపు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ నాయకుల అండదండలతో బోడుప్పల్ ప్రభుత్వ భూమిలో భారీ అక్రమ షెడ్ నిర్మాణం



- హైకోర్టు కేసులో ఉన్న భూమిని కూడా వదలని అక్రమార్కులు..?
- స్థానిక రాజకీయ నాయకుల అండతో రెచ్చిపోతున్న అక్రమార్కులు.
- ఇదంతా తెలిసి కూడా పట్టించుకోని రెవెన్యూ అధికారులు..?



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి ఆగస్టు 18:** హైకోర్టు కేసులో ఉన్న ప్రభుత్వ భూములను కూడా వదలని అక్రమార్కులు. ఈ అక్రమార్కులకు తోడుగా స్థానిక రాజకీయ నాయకులు ఉండడం మరో విశేషం. పూర్తి వివరాల్లోకి వెళితే బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గౌతమ్ నగర్ సర్వే నెంబర్ 63/26 నుండి 63/ 39 వరకు ఉన్న ప్రభుత్వ భూమి స్థలంలో రోజుకు ఒకచోట అక్రమ నిర్మాణం జరుగుతూనే ఉన్నాయి. ఒక దిక్కు రెవెన్యూ అధికారులు కూల్చి వేస్తుంటే, మరో దిక్కు భూ కబ్జాదారులు నిర్మాణం చేసుకుంటున్నారు. అధికారులు పత్రికా విలేకరులు ఎవరు వచ్చినా మేము చూసుకుంటాము. అని చెప్పి యాజమానుల దగ్గర లక్షల్లో వసూలు చేస్తున్నారు. వారికి కలిసిన వారికి లంచాలు మామూల్లు ఇచ్చుకుంటూ అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగిస్తున్నారు. గతంలో ఈ ప్రభుత్వ భూమి పై హైకోర్టు లో కేసు ఉన్నది. అప్పుడప్పుడు వచ్చి కూల్చివేసిన మేడిపల్లి రెవెన్యూ అధికారులు ఇందులో రాజకీయ నాయకులు జోక్యం చేసుకొని మామూలు తీసుకొని అధికారులను అటు వైపు చూడకుండా రకరకాల డ్రామాలతో ప్రభుత్వ భూమిని మాయం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు మున్సిపల్ అధికారులు రాజకీయ నాయకుల మాటలు వినకుండా వారికి వత్తాసు పలకకుండా ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

## కొలనుపాక లో ఘనంగా సర్వాయి పాపన్న జయంతి

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న మోకు దెబ్బ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి భైరి విశ్వనాథం గౌడ్ పాపన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం మాట్లాడుతూ శివాజీ కంటే ముందు సుపరిపాలన అందించిన వీరుడని భూస్వాముల జాగిర్దారుల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడిన సర్వాయి పాపన్న గౌడ్ వీరత్వాన్ని మరువలేమన్నారు. మొగల్ పాలకులను ఎదిరించి దాదాపు 22 కోటలను జయించి గోల్కొండ కోటను ఏలిన తొలి బహుజన చక్రవర్తిగా సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా నేటి యువతరం నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి సతిష్ గౌడ్ మాసాపేట నరేందర్ గౌడ్ మిట్టపల్లి పాండుగౌడ్ మిట్టపల్లి భాస్కర్ గౌడ్ మాసపేట రాజు గౌడ్ భైరి సంపత్ గౌడ్ గంధమల్ల కిష్టయ్య దూడల దశరథ గౌడ్ మామిడాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## పిచ్చికుక్క దాడిలో మహిళకు తీవ్ర గాయాలు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగస్టు 18:** అడ్డ గూడూరు మండలంలోని లక్ష్మీదేవి కాల్వ గ్రామంలో ఆదివారం పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. ఈ దాడిలో బొమ్మగాని ఎల్లమ్మకు తీవ్రంగా గాయాలు కాగా హైదరాబాద్ తరలించారు. అలాగే బర్రెలను కూడా కరిచింది. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రధాన కూడళ్లలో గుంపులు గుంపులుగా సంచరిస్తూ స్థానికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇటీవల పలువురిపై దాడి చేసి గాయపరిచాయి. దీంతో స్థానిక ప్రజలు బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. పాఠశాలలకు వెళ్లే పిల్లలు వ్యాపారులు భయంతో వణుకుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి ఎద్దు మృతి



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగస్టు 18:** అడ్డ గూడూరు మండల పరిధిలోని ఆజీంపేట గ్రామంలో ఆదివారం ప్రమాదవశాత్తు బావిలో పడి ఎద్దు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం ఆజీంపేట గ్రామానికి చెందిన నోముల పిచ్చయ్య అనే రైతు పత్తి చేనులో గుంటుక తోలి రోజువారీగా మేతకు తోలుకెళ్తుండగా దారి పక్కనే ఉన్న బావిలో ఎద్దు కాలు జారిపడి మృతి చెందిందని బాధిత రైతు బోరున విలపించాడు. ఎద్దు విలువ సుమారు అరవై ఐదు వేల రూపాయల ఉంటుందని ప్రభుత్వం నిరుపేద రైతును ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## సుచిత్ర సర్కిల్ లో లలిత జ్వెల్లర్స్ 56 వ బ్రాంచ్ ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కూన శ్రీశైలం గౌడ్ ..





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 18:** సుచిత్ర సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన లలిత జ్యువెల్లర్స్ 56 వ బ్రాంచ్ ని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మాత్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో కలిసి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ప్రారంభించారు. సుచిత్ర సర్కిల్ లో లలిత జ్యువెల్లర్స్ నూతన శాఖను ప్రారంభించడం సంతోషంగా ఉందని ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన బంగారాన్ని వెండి ని అందించాలని అన్నారు. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లలిత జ్యువెల్లర్స్ ఎండి కిరణ్ ని మాజీ ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో లలిత జ్యువెల్లర్స్ ఎండి కిరణ్ సినీ నిర్మాత బండ్ల గణేష్ కాంగ్రెస్ నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్ బుచ్చిరెడ్డి బాలప్ప కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి మోతె శ్రీనివాస్ యాదవ్ లలిత జ్యువెల్లర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ బిరుదు పొందిన తొలి భారతీయుడు సర్వాయి పాపన్న గౌడ్

**...గోపా కమిటీ అధ్యక్షుడు బొమ్మకంటి బాలరాజు గౌడ్**



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు గౌడ సంఘ భవన్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి పురస్కరించుకుని ఆదివారం పాపన్న విగ్రహానికి పూలమాలను సమర్పించి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా గోపా(గౌడ్స్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) ఆలేరు కమిటీ అధ్యక్షుడు బొమ్మకంటి బాలరాజు గౌడ్ మాట్లాడుతూ బహు జనులను ఐక్యం చేసి బహుజన చక్రవర్తిగా పేరు గాంచడంతో పాటు సర్దార్ బిరుదు పొందిన తొలి భారతీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు గాజుల రాంచంద్రయ్య గౌడ్ దూడల చంద్రమౌళి గౌడ్ సభ్యులు మొరిగాడి శశికాంత్ గౌడ్ దూడల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

